విశాలాంధ్ర

ఏలూరు
పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి
మంగళవారం 30 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఏలూరు జిల్లా ఎన్నికల బరిలో 99 మంది

- ఏలూరు పార్లమెంటు స్థానానికి 13 మంది
- 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు 86 మంది పోటీ
- కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర -ఏలూరు: ఏలూరు జిల్లాలో ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గానికి, 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు ఎన్నికల్లో మొత్తం 99 అభ్యర్థులు పోటీలో ఉన్నారని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం తుది నామినేషన్ల వివరాలను పత్రికాముఖంగా కలెక్టర్ తెలియ జేసారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 17 నామినేషన్లు దాఖలు కాగా 4 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరించా మన్నారు. 13 నామినేషన్లు వేలిడ్ నామినేషన్లుగా గుర్తించామన్నారు. నామినేషన్లు ఎవరూ ఉపసంహరణ చేయని కారణంగా తుది జాబితాలో 13 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీ తుది జాబితాలో ఉన్నారన్నారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఉపసంహరణలు అనంతరం 86 మంది అభ్యర్థులు తుది జాబితాలో ఉన్నారన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 12 మంది, దెందులూరులో 15, ఏలూరులో 14, పోలవరంలో 12, చింతలపూడి లో 8, నూజివీడులో 10, కైకలూరు లో 15 మంది తుది జాబితాలో ఉన్నారన్నారు. ఒక్కొక్క పోలింగ్ స్టేషన్ కు ఒక పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సిబ్బంది విధుల కేటాయింపులో రెండవ విడత ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీల కులు సమ క్షంలో సోమవారం ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. జిల్లాలో 18,465 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వీరిలో 12480 మంది పోలింగ్ ప్రక్రియ విధులు కేటాయించిన సిబ్బంది, అత్యవసర సేవలకు సంబంధించిన 2134 మంది సిబ్బంది ఉన్నారన్నారు. ఏలూరు జిల్లాలో ఓటు హక్కు కలిగి ఇతర జిల్లాలలో పనిచేస్తున్న సిబ్బంది 3239 మంది ఉన్నారని, వీరందరికి మే, 4,5 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవచ్చన్నారు. వీరు కాక "హెూమ్ ఓటింగ్" విధానం ద్వారా జిల్లాలో 4,500 మందిని గుర్తించామని, వారిలో 917 మంది కదలలేని పరిస్థితులలో ఉన్న వృద్ధులు, విభిన్నప్రతిభావంతులు ఇంటికి వెళ్లి వారు ఓటు హక్కు వినియోగించు కునేందుకు సుముఖత వ్యక్తం చేయగా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో ఇంతవరకు 14. 09 కోట్ల రూపాయల విలువైన నగదు, వస్తువులు సీజ్ చేశామన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు వ్యవస్థ విధులను నిర్వర్తించాలని, జిల్లా ఎన్నికల అధికారితో సమన్వయం చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక ఎన్నికల పోలీసు అధికారి దీపక్ మిశ్రా పిలుపు నిచ్చారు.

సోమవారం రాష్ట్ర పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత, ఎస్పి జగదీష్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ మిశ్రా మాట్లాడుతూ, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఓటు హక్కు ద్వారా మనల్ని పరిపాలించే పాలకులను ఎన్నుకోవడం జరుగుతోందని తెలిపారు. ఆ క్రమంలో పోలీసులు, భద్రత సిబ్బంది నిర్వహించే ఉద్యోగ నిర్వహణ సామర్ధ్యం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. దేశం కోసం మనం చేసే విధ్యుక్త ధర్మం లో ఎన్నికల నేపధ్యంలో నిర్వహించే విధి నిర్వహణ ఎంతో కీలకం అన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు కులం, మతం, ప్రాంతం, తరతమ బేధం లేకుండా ప్రవర్తించాల్సి ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజక వర్గాల వారీగా అభ్యర్ధుల ఖరారు అనంతరం ఓటర్ స్లిప్స్ పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగు ప్రక్రియకు చెందిన సమాచారం అందచేసి, తగిన రశీదు తీసుకోవడం జరుగుతుందనీ కలెక్టర్, డిఈవో కె.మాధవీలత వివరించారు. జిల్లాలో సజావుగా ఎన్నికల నిర్వహణా కోసం 16 బృందాలు, 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పర్యవేక్షణ కోసం 233 బృందాలు, 15 చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సీజర్స్ ప్రక్రియలో ▶మిగతా 2లో..

కోనసీమ జిల్లాలో పార్లమెంటుకు 15, అసెంబ్లీకి 91 మంది

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం పార్లమెంట్ స్థానానికి 15 మంది అభ్యర్థులు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు పరిధిలో 91 మంది అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేషన్లు ఉపసం హరణ అనంతరం స్థానిక పార్ల మెంట్ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రామచంద్రపురం అసెంబ్లీ నియోజక వర్గంలో 13 మంది, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో 15 మంది, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గానికి పదిమంది అభ్యర్థులు, పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులు, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 13 మంది అభ్య ర్థులు, మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు, ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో అభ్యర్థులకు గుర్తులు కేటాయించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో లైవ్ టెలికాస్ట్ చేయబడి కలెక్టర్ సమక్షంలో పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ జరుగుతుందని తెలిపారు. మే 5, 6 తేదీలలో ఏడు అసెంబ్లీలకు సంబంధించి ఆర్వో స్థాయిలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్కు అవకాశం కల్పించనున్నామన్నారు.

'ఇండియా' అభ్యర్థులను గెలిపించండి

డేగా ప్రభాకర్, సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఏలూరు : దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాష్ట్రంలో అభివృద్ధి, శాంతి భద్రతలను కాపాడటానికి 'ఇండియా' కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎమ్మార్సీ కాలనీ, తిలక్ కాలనీ, రాణి నగర్, ఇజ్రాయిల్ పేట, లంకపేట తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం గత 10 ఏళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజలపై మోయలేని భారాల మోపిందని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా మోదీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన అటకెక్కిందని, నల్లధనాన్ని రప్పించి పేదల ఖాతాలలో రూ.15 లక్షల చొప్పున వేస్తానన్న మోదీ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో బీజేపీ, దానికి మద్దతిస్తున్న పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్న ఏలూరు అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు, ఏలూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కావూరి లావణ్యను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, మావూరి విజయ, కడుపు కన్నయ్య, సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ దండబోయిన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం పార్లమెంట్‌కు 21మంది పోటీ

విశాలాంధ్ర-భీమవరం: నరసాపురం పార్లమెంటు స్థానానికి 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు 09-నరసాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి , జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నెల 26వ తేదీ నామినేషన్ల స్క్రూటిని అనంతరం 21 మంది అభ్యర్థులు నామినేషన్లను అనుమతించగా, సోమవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణలో అభ్యర్థులు ఎవరు నామినేషన్లను ఉపసంహరించుకోనందున 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు.

చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపే

అంబాజీపేట బహిరంగ సభలో జగన్

విశాలాంధ్ర - అమలాపురం : చంద్రబాబుకి ఓటేస్తే పథకాలకు ముగింపేనని మొత్తం పథకాలను చంద్ర ముఖి మింగేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. సోమవారం అంబాజీపేట జంక్షన్లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో జగన్మోహన్ రెడ్డి ఉద్వేగంగా మాట్లాడారు. జగన్ని ఎందుకు ఓడించాలని ఆయన ప్రశ్నించారు. 35 లక్షల పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తున్నందుకా అన్నారు. 2014లో చంద్రబాబు హామీలు మరిచి పోయారని అన్నారు. ఇదే కూటమి గత ఎన్నికల్లో రైతు రుణ మాఫీ ఏమైందని జగన్ ▶మిగతా 2లో..

కుటుంబ కలహాల నేపథ్యంలో

కోడలిపై మామ దాడి : మృతి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : కుటుంబ కలహాల నేపథ్యంలో కోడలిపై రాత్రి సమయంలో మామ చేసిన దాడిలో కోడలు మృతి చెందిన అమానుష సంఘటన తాడేపల్లిగూడెం మండలం జగన్నాధపురం గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది రూరల్ ఎస్ఐ పి. సురేష్ తెలిపిన ▶మిగతా 2లో..

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

– రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

విశాలాంధ్ర-వీరవాసరం: తమ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం మండలంలోని కొణితివాడ, నేలపోగుల, ఉత్తరపాలెంలో ఆయన పర్యటించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు నేడు కూడా భీమవరం నియోజవర్గం తన హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యంగా జల జీవన్ మిషన్ పథకంలో ప్రతి ఇంటికి కూడా ఉచితంగా మంచినీటి కుళా యిలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. 2019 ఎన్నికలలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూడా అమలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, మండల వ్యవసాయ సలహా మండల చైర్మన్ గొలగాని సత్యనారాయణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం ఎన్నికల బరిలో 13 మంది

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : మే నెల 13,వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల లో భాగంగా 62- తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుండి 13, మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె. చెన్నయ్య సోమవారం ఆయన చాంబర్లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18,వ తేదీ నుండి 25 తేదీ వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియలో 20 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది అన్నారు. 26,వ తేదీన జరిగిన నామినేషన్ల పరిశీలనలో వివిధ కార ణాల వల్ల 7,మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్క రించబడగా 13, మంది అభ్యర్థులను ఆమోదించినట్టు తెలిపారు.

సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలందరికీ మేలు

విశాలాంధ్ర-పాలకోడేరు: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, నర్సాపురం ఎంపీ కనుమూరి రఘురామ కృష్ణంరాజు సోమవారం పాల కోడేరు మండలం కుముదవల్లి, విస్సాకోడేరు, గొరగనమూడి, పెన్నాడ, శృంగవృక్షం గ్రామా లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని, రాష్ట్రంలో తెలుగు దేశం ప్రభుత్వాన్ని తీసుకువస్తే రాష్ట్రానికిఅభివృద్ధి,సంక్షేమం కేంద్ర ప్రభుత్వం సహాయంతో జరుగుతాయని అన్నారు. కార్యక్ర మంలో ఎమ్మెల్యే అభ్యర్థి రఘురామకృష్ణ రాజుతో పాటు ఉండి శాసనసభ్యులు మంతెన రామరాజు, ఉండి జనసేన పార్టీ ఇన్చార్జి జుత్తిగ నాగరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కోట్రాజు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైసీపీ పతనం తథ్యం... కామినేని

విశాలాంధ్ర - మండవల్లి: ఎన్నికల్లో తెదేపా, జనసేన, బిజెపి విజయంతో వైకాపా పతనం తధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ధ్వజమెత్తారు. మండలంలో లింగాల, అల్లినగరం గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వైకాపా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయా రన్నారని వివరించారు. సంపూర్ణ మధ్యపాన నిషేధం చేస్తామని చెప్పిన జగన్ ఆ హామీని నెరవేర్చకపోగా రాష్ట్రంలో జే బాండ్ల తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు. మళ్లీ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఈ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి కామినేని శ్రీనివాస్ "కమలం" గుర్తు పై, పార్లమెంట్ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ "సైకిల్" గుర్తు పై మీ ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి సభ్యులు, భారీగా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఇండియా కూటమిదే అధికారం

భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతారామ్

విశాలాంధ్ర -భీమవరం: కేంద్రంలోనూ, రాష్ట్రంలోను అధికారం చేపట్టబోయేది ఇండియా కూటమేనని భీమవరం అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అంకెం సీతా రామ్ అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెసు శ్రేణులు సోమవారం భీమవరం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. దేశంలో బిజెపి అరాచక పాలనతో ప్రజలు విసుగు చెందారని ఇండియా కూటమి వైపు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన తొమ్మిది గ్యారెంటీలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. నెల నెలా మహాలక్ష్మి పథకం కింద మహిళకు 8333 వేల రూపాయలు, రైతు భరోసా క్రింద రైతు పెట్టుబడి మీద 50 శాతంతో మద్దతు ధర, ఉపాధి హామీ పథకం కింద కూలి రోజుకి 400 రూపాయలు, వృద్ధులకు వితంతువులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000, రైతు రుణమాఫీ 2 లక్షలు, ప్రత్యేక హోదా, ఇల్లు లేని వారికి 5 లక్షల రూపాయలతో పక్కా ఇల్లు, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య,ఈ తొమ్మిది గ్యారెంటీలు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన తెలిపారు. వెనకబడిన వర్గాల వారికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపన సుబ్రహ్మణ్య రాజు(జెఎస్ఆర్), పశ్చిమగోదావరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సోమునాగ కేశవ్ బాబు, జిల్లా స్టూడెంట్ అధ్యక్షులు చింతగుంట మహేష్, రాష్ట్ర కార్యదర్శి దుండిరవివర్మ , భీమవరం యూత్ పట్టణ అధ్యక్షులు బోనం రవికుమార్ భీమవరం మండల యూత్ అధ్యక్షులు మణికంఠ ముత్యం విజయకుమార్, పాకెర్ల బబ్జి కూరెళ్ళ సాయి వెంకటరామరాజు తదితరులు పాల్గొన్నారు.

మేడే జయప్రదం చేయండి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను కార్మికులంతా కలిసి ఘనంగా నిర్వహించడానికి సహకరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అను బంధం) జిల్లా అధ్యక్షుడు కె.విఘ్నేష్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య,ఇంజనీరింగ్ విభాగ కార్మికు లతో సమావేశం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు కొత్తూరి నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ విభాగ అధ్యక్షుడు కంతేటి వెంకట్రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విఘ్నేష్ మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యత గా ఉంటేనే సమస్యలన్నీ పోరాటాల ద్వారా సాధించుకోవచ్చని అన్నారు.మే ఒకటో తేదీ బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు,ఇంజనీరింగ్ విభాగం కార్మికుల ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండా ఎగురవేయడం జరుగుతుందని అనంతరం కొత్త మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఎగరవేయనున్నట్లు చెప్పారు. కార్మికుల పండుగ మేడే కార్యక్రమాన్ని మున్సిపల్ కార్మికులంతా జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ గౌరవ అధ్యక్షుడు జె.వి.రమణ రాజు,ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంచే వసంతరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బొక్కా శ్రీనివాసరావు, ,కార్యదర్శి సుబ్రహ్మణ్యం బొక్కా సూర్యచంద్రం, కొత్తూరి లక్ష్మయ్య, ఎమిలేశ్వర రావు,చాపల రమేష్,అప్పారావు,కలపాల యేసు, నాగ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఓటు కీలకం (1వ పేజీ తరువాయి)

రూ. 15.50 కోట్లు సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. ఎస్పీ పి. జగదీష్ మాట్లాడుతూ జిల్లాలో 175 పోలింగ్ కేంద్రాల లోకేషన్స్‌లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 405 ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డి జీ పీ శంఖబ్రత బాగ్చి, ఎస్పి పి. జగదీశ్, జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, జిల్లా ఎన్నికల పోలీసు పరిశీలకులు అరవింద్, వ్యయ పరిశీలకులు రోహిత్ నగర్, జై అరవింద్, నితిన్ కురియన్, అదనపు ఎస్పీ అనీల్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Vegesna Laxmi Kumari (Old Name), W/o. Vegesna Jagan Mohan Raju, R/o. D.No. 6-121/5/6, Flat No. 506, Harsha Residency, Guraja Road, Mudinepalli - 521 325, Eluru Dist., A.P. I, declare that I, have changed my name As **VEGESNA LAKSHMI KUMARI** (New Name). Here after my name is known and called as **VEGESNA LAKSHMI KUMARI.**

CHANGE OF NAME

I, Vegesna Jagan Mohana Raju (Old Name), S/o. Vegesna Krishnam Raju, R/o. D.No. 6-121/5/6, Flat No. 506, Harsha Residency, Guraja Road, Mudinepalli - 521 325, Eluru Dist., A.P. I, declare that I, have changed my name As **VEGESNA JAGAN MOHAN RAJU** (New Name). Here after my name is known and called as **VEGESNA JAGAN MOHAN RAJU.**

ఘనంగా రాజా రవివర్మ జయంతోత్సవం

విశాలాంధ్ర -భీమవరం: చిత్ర కళకు రాజా రవివర్మ ఆధ్యుడని, భారతదేశ చిత్రకారునిగా రామాయణ, మహాభాగవత ఘట్టాలను చిత్రాలుగా చిత్రీకరించారని, అవి ఈనాటికీ చెరగని ముద్రలుగా చరిత్రలో ఉన్నా యని అరసవల్లి ఈశ్వరమ్మ వెంకటాచారి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అరసవల్లి సుబ్రమణ్యం అన్నారు. ప్రఖ్యాత భారతీయ చిత్రకారుడు రాజా రవి వర్మ జయంతోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో చిత్రకళలో ప్రముఖ చిత్రకారులకు అరసవల్లి ఈశ్వరమ్మ వెంకటాచారి చారిటబుల్ ట్రస్ట్, శ్రీవిజ్ఞానవేదిక సంయుక్త ఆధ్వర్యంలో బీ.వీ.రాజు మున్సిపల్ పార్క్ ప్రాంగణంలో సత్కరించారు. ది భీమవరం పెయింటర్స్, ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పరిమి రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు గ్రంథి నరసింహమూర్తి, పొన్న రంగారావులు మాట్లాడుతూ చిత్ర కళ శిల్ప కళ సజీవమైనని చిత్రకారుడు చేతిలోని కుంచె, శిల్ప కళాకారుల చేతిలోని ఉలి వారి నైపుణ్యతకు ఆధారాలని, రాజా రవివర్మ మహారాజా కుటుంబంలో జన్మించిన చిత్ర కారునిగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరంలో కూడా రాజా రవి వర్మ స్ఫూర్తితో అంకాల వెంకట సుబ్బారావు, అడవి బాపిరాజు లాంటి మహోన్నత చిత్ర కారులు జాతి చరిత్రలో ఉన్నారని, రాజా రవివర్మ స్మారక అవార్డులను జిల్లా ప్రముఖ చిత్రకారులు ఎస్ఎంవి మూర్తి (పాలకొల్లు), నిమ్మల సాయినాథ్ (కాళ్ళ) ఏ.ఇళయరాజా (తణుకు), కొసన భాస్కరరావు (పాలకొల్లు), కట్టా మహేష్ (భీమవరం) శాలువాలతో పూలమాలలతో అరసవల్లి ట్రస్ట్ సౌజన్యంతో సత్కరించామని అన్నారు. కార్యక్రమంలో తెలుగు పండితులు కలిగొట్ల గోపాల శర్మ, డి.ఆర్.నాగేశ్వర రావు, లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, జిల్లా ఆర్ట్స్ అసోసియేషన్ నాయకులు తాళ్ళ సుబ్రమణ్యం (పాలకొల్లు) రాజా రవి వర్మ చిత్ర కళ సేవలను కొనియాడుతూ ప్రసంగించి ఘన నివాళులర్పించారు.

దాడి (1వ పేజీ తరువాయి) వివరాల ప్రకారం జగన్నాధపురం గ్రామానికి చెందిన లక్కోజు శ్రీనివాస్ కు, విశాఖపట్నంకు చెందిన మోదూరి నాగ శ్రావణి కి వివాహం నాలుగు సంవత్సరాల క్రితం జరిగింది. వీరికి కుమారుడు ప్రశాంత్ కుమార్, కుమార్తె జస్విత్ సూర్య శ్రీ ఉన్నారు. ఇటీవల లక్కోజు శ్రీనివాస్ కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సంపాదనకై దుబాయ్ వెళ్లారు. కొంతకాలం సక్రమంగా గడిచిన తర్వాత, అత్తమామలు లక్కోజు కేశవరావు, సూర్య కుమారి, కోడలు నాగ శ్రావణి కి మధ్య కుటుంబ కలహాలు ఏర్పడ్డాయి. ఆదివారం రాత్రి అత్తమామలతో చిన్నపాటి గొడవపడిన కోడలు నాగ శ్రావణి తన పిల్లలతో పడుకుని ఉండగా మామయ్య లక్కోజు కేశవరావు రోకలి బండతో కోడలు నాగ శ్రావణి (25)తలపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమైంది. పిల్లలు కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో స్థానికుల సహకారంతో 108 వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని ఎస్సై సురేష్ తెలిపారు మృతురాలి తల్లిదండ్రులు మూడూరి శ్రీనివాస్,సత్యకుమారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ సీఐ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు .

ముగింపే (1వ పేజీ తరువాయి) ప్రశ్నించారు. 14295 కోట్ల ఋణాలు మహాలక్ష్మి పథకం ఇంటికో ఉద్యోగ ఇవ్వకపోతే ఉద్యోగం వచ్చే వరకూ 2వేలు ఇచ్చారా అని ప్రశ్నించారు. వైసీపీని గెలిపించుకోవటం పేదలందరి సామాజిక బాధ్యత అన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలన్నారు. పి గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు, పార్లమెంట్ అభ్యర్థి రాపాక వరప్రసాద్, అమలాపురం అభ్యర్థి పినిపే విశ్వరూప్, రాజోలు అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు, కాశీ బాల మునికుమారి, రాష్ట్ర మహిళా కార్యదర్శి దేవరపల్లి గీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు తెలుసుకున్న నోబుల్

విశాలాంధ్ర -కైకలూరు : నియోజకవర్గం లోని కలిదిండి మండలం కొండంగి గ్రామంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు నోబుల్ గడప గడపకు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి గడపను సందర్శించారు. ఈ సంద ర్భంగా బొడ్డు నోబుల్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు త్రాగునీరు,పారిశుధ్యం, సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని నేను వ్యవసాయ కుటుంబంలో జన్మించిన వ్యక్తిని,కష్టం విలువ తెలిసిన వాడిని మీ సమస్యల కోసం పోరాటం చేస్తానని, ప్రతి సమస్యను నా సమస్యగా భావించి పూర్తిగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఏలూరు
పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి
మంగళవారం 30 ఏప్రిల్ 2024 8 పేజీలు

ఏలూరు జిల్లా ఎన్నికల బరిలో 99 మంది

- ఏలూరు పార్లమెంటు స్థానానికి 13 మంది
- 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు 86 మంది పోటీ
- కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర -ఏలూరు: ఏలూరు జిల్లాలో ఏలూరు పార్లమెంట్ నియోజక వర్గానికి, 7 అసెంబ్లీ నియోజక వర్గాలకు ఎన్నికల్లో మొత్తం 99 అభ్యర్థులు పోటీలో ఉన్నారని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం తుది నామినేషన్ల వివరాలను పత్రికాముఖంగా కలెక్టర్ తెలియ జేసారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో మొత్తం 17 నామినేషన్లు దాఖలు కాగా 4 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరించా మన్నారు. 13 నామినేషన్లు వేలిడ్ నామినేషన్లుగా గుర్తించామన్నారు. నామినేషన్లు ఎవరూ ఉపసంహరణ చేయని కారణంగా తుది జాబితాలో 13 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీ తుది జాబితాలో ఉన్నారన్నారు. జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజక వర్గాలలో ఉపసంహరణలు అనంతరం 86 మంది అభ్యర్థులు తుది జాబితాలో ఉన్నారన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో 12 మంది, దెందులూరులో 15, ఏలూరులో 14, పోలవరంలో 12, చింతలపూడి లో 8, నూజివీడులో 10, కైకలూరు లో 15 మంది తుది జాబితాలో ఉన్నారన్నారు. ఒకొక్క పోలింగ్ స్టేషన్ కు ఒక పోలింగ్ ప్రక్రియకు సంబంధించి సిబ్బంది విధుల కేటాయింపులో రెండవ విడత ర్యాండమైజేషన్ ను జిల్లా ఎన్నికల సాధారణ పరిశీల కులు సమ క్షంలో సోమవారం ప్రక్రియ పూర్తి అయ్యిందన్నారు. జిల్లాలో 18,465 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. వీరిలో 12480 మంది పోలింగ్ ప్రక్రియ విధులు కేటాయించిన సిబ్బంది, అత్యవసర సేవలకు సంబంధించిన 2134 మంది సిబ్బంది ఉన్నారన్నారు. ఏలూరు జిల్లాలో ఓటు హక్కు కలిగి ఇతర జిల్లాలలో పనిచేస్తున్న సిబ్బంది 3239 మంది ఉన్నారని, వీరందరికి మే, 4,5 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల ద్వారా ఓటు హక్కు వినియోగించు కోవచ్చున్నారు. వీరు కాక "హోమ్ ఓటింగ్" విధానం ద్వారా జిల్లాలో 4,500 మందిని గుర్తించామని, వారిలో 917 మంది కదలలేని పరిస్థితులలో ఉన్న వృద్దులు, విభిన్నప్రతిభావంతులు ఇంటికి వెళ్లి వారు ఓటు హక్కు వినియోగించు కునేందుకు సుముఖత వ్యక్తం చేయగా తగిన ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో ఇంతవరకు 14. 09 కోట్ల రూపాయల విలువైన నగదు, వస్తువులు సీజ్ చేశామన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్లు స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు వ్యవస్థ విధులను నిర్వర్తించాలని, జిల్లా ఎన్నికల అధికారితో సమన్వయం చేసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక ఎన్నికల పోలీసు అధికారి దీపక్ మిశ్రా పిలుపు నిచ్చారు.

సోమవారం రాష్ట్ర పోలీసు పరిశీలకులు దీపక్ మిశ్రా జిల్లా పర్యటన సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి మాధవీలత, ఎస్పి జగదీష్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపక్ మిశ్రా మాట్లాడుతూ, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఓటు హక్కు ద్వారా మనల్ని పరిపాలించే పాలకులను ఎన్నుకోవడం జరుగుతోందని తెలిపారు. ఆ క్రమంలో పోలీసులు, భద్రత సిబ్బంది నిర్వహించే ఉద్యోగ నిర్వహణా సామర్ధ్యం కలిగి ఉండాలని స్పష్టం చేశారు. దేశం కోసం మనం చేసే విద్యుక్త ధర్మంలో ఎన్నికల నేపథ్యంలో నిర్వహించే విధి నిర్వహణ ఎంతో కీలకం అన్నారు. విధి నిర్వహణలో పోలీసులకు కులం, మతం, ప్రాంతం, తరతమ బేధం లేకుండా ప్రవర్తించాల్సి ఉందన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నియోజక వర్గాల వారీగా అభ్యర్థుల ఖరారు అనంతరం ఓటర్ స్లిప్స్ పంపిణీ, పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగు ప్రక్రియకు చెందిన సమాచారం అందచేసి, తగిన రశీదు తీసుకోవడం జరుగుతుందనీ కలెక్టర్, డిఈవో కే.మాధవీలత వివరించారు. జిల్లాలో సజావుగా ఎన్నికల నిర్వహణా కోసం 16 బృందాలు, 375 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పర్యవేక్షణ కోసం 233 బృందాలు, 15 చెక్ పోస్టులు ఏర్పాటు చేశాం అని పేర్కొన్నారు. ఇప్పటి వరకు సీజర్స్ ప్రక్రియలో ▶మిగతా 2లో..

కోనసీమ జిల్లాలో పార్లమెంటుకు 15, అసెంబ్లీకి 91 మంది

విశాలాంధ్ర - అమలాపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అమలాపురం పార్లమెంట్ స్థానానికి 15 మంది అభ్యర్థులు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు పరిధిలో 91 మంది అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ అనంతరం పోటీలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హిమాన్ను శుక్లా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేషన్లు ఉపసం హరణ అనంతరం స్థానిక పార్ల మెంట్ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రామచంద్రపురం అసెంబ్లీ నియోజక వర్గంలో 13 మంది, ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గంలో 15 మంది, అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు, రాజోలు అసెంబ్లీ నియోజకవర్గానికి పదిమంది అభ్యర్థులు, పి గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులు, కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 13 మంది అభ్య ర్థులు, మండపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు, ఎన్నికల బరిలో నిలిచినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో అభ్యర్థులకు గుర్తులు కేటాయించామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో లైవ్ టెలికాస్ట్ చేయబడి కలెక్టర్ సమక్షంలో పర్యవేక్షించనున్నట్టు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రింటింగ్ జరుగుతుందని తెలిపారు. మే 5, 6 తేదీలలో ఏడు అసెంబ్లీలకు సంబంధించి ఆర్వో స్థాయిలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసి పోస్టల్ బ్యాలెట్‌కు అవకాశం కల్పించనున్నామన్నారు.

'ఇండియా' అభ్యర్థులను గెలిపించండి

డేగా ప్రభాకర్, సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఏలూరు : దేశంలో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, రాష్ట్రంలో అభివృద్ధి, శాంతి భద్రతలను కాపాడటానికి 'ఇండియా' కూటమి అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, ఏలూరు అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఎమ్మార్సీ కాలనీ, తిలక్ కాలనీ, రాణి నగర్, ఇజ్రాయిల్ పేట, లంకపేట తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం గత 10 ఏళ్లలో పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీలు పెంచి, ప్రజలపై మోయలేని భారాల మోపిందని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా మోదీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన అటకెక్కిందని, నల్లధనాన్ని రప్పించి పేదల ఖాతాలలో రూ.15 లక్షల చొప్పున వేస్తానన్న మోదీ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో బీజేపీ, దానికి మద్దతిస్తున్న పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఇండియా' కూటమిగా ఏర్పడి పోటీ చేస్తున్న ఏలూరు అసెంబ్లీ సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు, ఏలూరు పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కావూరి లావణ్యను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సహాయ కార్యదర్శి కురెళ్ల వరప్రసాద్, మావూరి విజయ, కడుపు కన్నయ్య, సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ దండబోయిన చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం పార్లమెంట్‌కు 21మంది పోటీ

విశాలాంధ్ర-భీమవరం: నరసాపురం పార్లమెంటు స్థానానికి 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు 09-నరసాపురం నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి , జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ తెలిపారు. ఈ నెల 26వ తేదీ నామినేషన్ల స్క్రూటిని అనంతరం 21 మంది అభ్యర్థులు నామినేషన్లను అనుమతించగా, సోమవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణలో అభ్యర్థులు ఎవరు నామినేషన్లను ఉపసంహరించుకోనందున 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు.

చంద్రబాబుకు ఓటేస్తే పథకాలకు ముగింపే

అంబాజీపేట బహిరంగ సభలో జగన్

విశాలాంధ్ర - అమలాపురం : చంద్రబాబుకి ఓటేస్తే పథకాలకు ముగింపేనని మొత్తం పథకాలను చంద్ర ముఖి మింగేస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విమర్శించారు. సోమవారం అంబాజీపేట జంక్షన్‌లో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో జగన్మోహన్ రెడ్డి ఉద్వేగంగా మాట్లాడారు. జగన్‌ని ఎందుకు ఓడించాలని ఆయన ప్రశ్నించారు. 35 లక్షల పేదలకు ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తున్నందుకా అన్నారు. 2014లో చంద్రబాబు హామీలు మరిచి పోయారని అన్నారు. ఇదే కూటమి గత ఎన్నికల్లో రైతు రుణ మాఫీ ఏమైందని జగన్ ▶మిగతా 2లో..

కుటుంబ కలహాల నేపథ్యంలో

కోడలిపై మామ దాడి : మృతి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్ : కుటుంబ కలహాల నేపథ్యంలో కోడలిపై రాత్రి సమయంలో మామ చేసిన దాడిలో కోడలు మృతి చెందిన అమానుష సంఘటన తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురం గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది రూరల్ ఎస్ఐ పి. సురేష్ తెలిపిన ▶మిగతా 2లో..

'బండి' విజయానికి కృషి చేయండి

విశాలాంధ్ర-ఏలూరు: ఇండియా కూటమి బలపరిచిన సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు విజయానికి కృషి చేయాలని చైతన్య వేదిక వ్యవస్థాప కులు, "దారిదీపం" సంపాదకులు డి.వి.వి.ఎస్. వర్మ పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం డి మార్ట్ ఎదురుగా గల చైతన్య వేదిక కార్యాలయంలో న్యాయవాది,అధ్యక్షులు పి.ఎస్. చంద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వర్మ మాట్లాడుతూ జయాపజయాలు ప్రచారంతో నిమిత్తం లేదని ప్రజలే ఓట్ల ద్వారా గెలుపును శాసిస్తారని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థి సమర్థులు అనే భావం ప్రజలలో ఉంటే గెలుపు సునా యాసంగా లభిస్తుందన్నారు. ఎన్నికలను కమ్యూనిస్టు భాషలో రాజకీయ పోరాటంగా అభివర్ణించారు. పోరాటం ఎంత పట్టుదలతో చేస్తే అంత ఉపయోగం ఉంటుందని, కమ్యూనిస్టు కార్యకర్తలు శక్తికి మించి పోరాటం చేసి బండి వెంకటేశ్వరరావు విజయానికి మార్గం సుగమం చేయాలన్నారు. సీపీఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భూపతి సుబ్బారాజు, వర్మలు తనకు రాజకీయ గురువులని తెలిపారు. తన 57 ఏళ్ల జీవితంలో 45 సంవత్సరాలు కమ్యూనిస్టు పార్టీలో ప్రజా సమస్యల కోసం పనిచేశానని అన్నారు. రాబోయే ఎన్నికలలో సిపిఐ అభ్యర్థిగా తనకు కంకి కొడవలి గుర్తుపై, ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్యకు హస్తం గుర్తుపై ఓట్లు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సభకు అధ్యక్షత వహించిన పి.ఎస్. చంద్ మాట్లాడుతూ కమ్యూనిస్టు ప్రాతినిధ్యం ఉన్నప్పుడు ప్రజలకు మేలైన చట్టాలు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ భూ హక్కు చట్టం ప్రవేశపెట్టారని, ఈ చట్టం పూర్తిగా అమలు జరిగితే రాబోయే 5 సంవత్సరాల కాలంలో ప్రజలకు ఆస్తి అనేది ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత న్యాయవాది, సమావేశ నిర్వాహకులు పి.పి. శాస్త్రి సభికులకు ఆహ్వానం పలికారు.



ఈ కార్యక్రమంలో విశ్రాంత జడ్జి అడబాల లక్ష్మి, సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ యామిని,పోలా భాగ్యలక్ష్మి, ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, యర్రా వెంకటేశ్వరరావు, అన్నారావు మహిళా నాయకురాలు సంకు మనోరమ, అరసం రాష్ట్ర నాయకులు బి.ఎన్.సాగర్, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి ఎస్. సంజీవరావు, విశ్రాంత బ్యాంకు మేనేజర్ లు ఎస్. గిరిధర్ కుమారస్వామి, పద్మనాభ రాజు, కడుపు కన్నయ్య, విశ్రాంత బిఎస్ఎన్ఎల్ ఉద్యోగి మధుసూదనరావు, న్యాయవాదులు వాకాడ రాజారావు, కూన కృష్ణారావు, బాబు గణేష్, ఎం.సూర్యనారాయణమూర్తి, కట్టా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేయండి : చెల్లబోయిన రంగారావు

విశాలాంధ్ర -భీమవరం: ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ -2023ను వెంటనే రద్దు చెయ్యాలని ఐఎఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెల్లబోయిన రంగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన భీమవరంలో మీడియాకొక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచితంగా కొత్త భూహక్కు చట్టాన్ని తీసుకొచ్చిందని, ఇది పూర్తిగా ప్రజా వ్యతిరేక చట్టమని విమర్శించారు. కొత్త చట్టం కారణంగా ప్రజల స్థిరాస్తులైన వ్యవసాయ భూములు, పొలాలు, ఇళ్లు, ఇంటి స్థలాలు ఎప్పుడైనా రెవిన్యూ అధికారులు ప్రైవేటు వ్యక్తుల ఆస్తులను లాక్కుని ఇతరులకు బదలాయింపు జరపొచ్చని, వారసత్వ యాజమాన్య హక్కు కోసం కోర్టుకు వెళ్లే హక్కును ప్రజలు కోల్పోతారని దీన్ని ప్రభుత్వం వెంటనే బేషరతుగా రద్దు చేయకపోతే ప్రజలుతీవ్ర ఇబ్బందులు పడతారని చెల్లబోయిన హెచ్చరించారు.

మేడే ఘనంగా జరపండి

విశాలాంధ్ర -భీమవరం: అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే కార్యక్రమాన్ని వాడ వాడలా ఘనంగా నిర్వహించా లని సీపీఐ భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఎం.సీతా రాం ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ,పేద ప్రజల జెండా ఎర్ర జెండా ను ఎగరవేసి ప్రపంచ కార్మిక ఐక్యతను చాటాలని, మేడే వేడుకలకు ఎలక్షన్ కోడ్ వర్తించదని ఆయన తెలిపారు.

ఓటు హక్కు సద్వినియోగం, ఎన్నికల నిర్వహణపై అవగాహన

విశాలాంధ్ర-నరసాపురం: స్థానిక వై. యన్. కళాశాలలో పోలీసు విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు రాబోయే ఎన్నికల్లో యన్.యస్. యస్ వాలంటీర్స్, యన్.సి.సి. కేడేట్స్కు ఓటు హక్కు ఎన్నికల విధులు నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.యస్.పి. జి. శ్రీనివాసరావు మాట్లా డుతూ 'విద్యార్థులు చదుకొనే వయసులో కష్టబడి చదువుకొంటే జీవితంలో సుఖపడవచ్చునని, మంచి విజయాలు సాధించవచ్చని, ఇప్పుడు సుఖపడదామని అనుకొంటే జీవితాంతం కష్ట పడాలని అన్నారు. యన్.యస్. యస్ వాలంటీర్స్ , యన్.సి.సి. కేడేట్స్కు రాబోయే ఎన్నికలలో ఎన్నికల బూత్ల దగ్గర విధులు నిర్వహించే అవకాశాన్ని కల్పిస్తు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.యస్.వి.యస్. సాయిబాబా, కళాశాల డీన్ డాక్టర్ గంధం రామ కృష్ణ, ఇంగ్లీష్ విభాగం అధిపతి సిహెచ్. సోమేశ్వరి, యన్.యస్. యస్. ప్రోగ్రాం ఆఫీసర్ యస్. యాకోబ్, యన్.సి.సి. ఆఫీసర్స్ వై. యన్.వి వి. రమణ రామారావు, జి. శ్యాంబాబు, జి. సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ మ్యానిఫెస్టోకు ప్రజాదరణ

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: జగనన్న ప్రకటించిన వైఎస్ఆర్పి మేనిఫెస్టో ప్రజాదరణ పొందుతున్న దని వైఎస్ఆర్పి ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పంతగాని వెంకన్న అన్నారు. చేయగలిగిన అంశాలు మాత్రమే మేనిఫెస్టోలో పొందుపరచడం జగనన్న విశ్వసనీయతకు నిదర్శనం అన్నారు. సంక్షేమ రాజ్య స్థాపకుడైన జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సన్నద్ధంగా ఉన్నారన్నారు.

ఓటమి భయంతో వలంటీర్ల బలవంతపు రాజీనామాలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : అధికార వైసిపికి ఓటమి భయం పట్టుకుందని అందుకే వలంటీర్లతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు వైసిపి ప్రభుత్వంపై మండిపడ్డారు. స్థానిక సొంగా రోషన్ కుమార్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ మీడియా కన్వీనర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో శేషు మాట్లాడారు. వైసిపి మ్యానిఫెస్టో పేద ప్రజల కోసం ఉంటుందని ఎదురుచూసిన పేదలకు ఆ పార్టీ నాయకులు కూడా ముఖ్యమంత్రి ప్రకటించిన మ్యానిఫెస్టో చూసి నైరాశ్యంలోకి వెళ్లిపోయారని అన్నారు. టిడిపి బిజెపి జనసేన కూటమి గెలుపు తథ్యం అన్నారు. జనసేన నాయకుడు చింతల నాని మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కూటమి విజయం తథ్యం అని ప్రజలు ఎక్కడికి వెళ్లినా కూటమి నేతలకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.మీడియా కోర్డినేటర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల ప్రకటనతో వైసిపి వెన్నులో వణుకు పుట్టిందన్నారు. ఈ సమావేశంలో బీసీసెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబొయిన రామలింగేశ్వరరావు, 15వ వార్డు అధ్యక్షుడు నాయుడు శ్రీనివాస్, ఎస్సిసెల్ మండల అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర-టి.నరసాపురం: పోలవరం నియోజకవర్గాన్ని ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేస్తానని పోలవరం నియోజకవర్గ ఎన్డీయే కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు అన్నారు. ఎన్ని కల ప్రచారంలో భాగంగా సాయంపాలెం, బొర్రంపాలెం, మద్యాహ్నపువారి గూడెం, తిరుమలదేవిపేట, శ్రీరామవరం, ఏపికుంట గ్రామాల్లో సోమవారం పర్యటించి ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో రోడ్లు అధ్వాన్నంగా వున్నాయని విమర్శించారు.డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంది అన్నారు. బొర్రంపాలెం గ్రామంలో గ్రామంలో స్థానికుల కోరిక మేరకు గ్రంథాలయం, హాస్పిటల్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడపా నాగరాజు, జనసేన పార్టీ పోలవరం నియోజకవర్గం పరిశీలకురాలు రావి సౌజన్య, జయ్యవరపు శ్రీ రామ మూర్తి, నాయుడు రామకృష్ణారావు గౌడ్, మాలెంపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా

విశాలాంధ్ర-మొగల్తూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇండియా కూటమి బలపరిచిన నరసాపురం జాతీయ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కానూరి ఉదయభాస్కర కృష్ణ ప్రసాద్ (బుజ్జి)అన్నారు. మండల కేంద్రమైన మొగల్తూరులో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా అభివృద్ధి కావాలంటే ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావాలని అన్నారు. లేదని కనీసం రోడ్లు,త్రాగునీరు కూడా అందించలేని స్థితిలో గత ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లెపూడి శ్రీనివాసరావు,గుబ్బల కృష్ణారావు,సాధనాల చిన్నిసిపిఎం నాయకులు కవురు పెద్దిరాజు, ఎడ్ల చిట్టిబాబు,ముప్పల రాజారావు,ఆదూరి సాంబమూర్తి తదితరులు ఉన్నారు.

సమగ్రమైన కార్ డిటైలింగ్ సొల్యూషన్ టి గ్లోస్ ఆవిష్కరించిన టొయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-భీమవరం: తమ 'కస్టమర్-ఫస్ట్' ఫిలాసఫీకి అనుగుణంగా, టొయోటా కిర్లోస్కర్ మోటర్ ప్రైవేట్ లిమిటెడ్ ఈరోజు తమ విప్లవాత్మక కార్ కేర్ బ్రాండ్, టీ గ్లోస్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. టీ కే ఎం కార్ల సంరక్షణ పరిశ్రమను, టొయోటా వాహనాల కోసం ప్రత్యేకంగా రూపొందించిన దాని సమగ్ర శ్రేణి పరిష్కారాలతో పునర్నిర్వచించటానికి సిద్ధంగా ఉందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. మే 1, 2024 నుండి, భారత దేశంలోని ప్రతి అధీకృత టొయోటా డీలర్‌షిప్ వద్ద "టీ గ్లోస్" ట్రీట్మెంట్స్ అందించ బడతాయన్నారు. ఇది అత్యంత ప్రొఫెషనల్ పద్ధతిలో డెలివరీ చేయబడిన నాణ్యమైన కార్ కేర్ సొల్యూషన్‌లకు అనుకూలమైన యాక్సెస్‌ను కస్టమర్లకు అందిస్తుందన్నారు. ఇది సంతోషకరమైన యాజమాన్య అనుభవాన్ని అందిస్తుందని, కార్ల తయారీ పరిశ్రమ లో మొట్ట మొదటి సారిగా, "టీ గ్లోస్" బ్రాండ్ క్రింద వాహనం యొక్క రూపాన్ని లోపల, వెలుపల మెరుగుపరచడానికి క్యూరేటెడ్ సేవలను టీ కే ఎం అందిస్తుదన్నారు. ఇందులో సిరామిక్ కోటింగ్, అండర్ బాడీ కోటింగ్, సైలెన్సర్ కోటింగ్ మరియు ఇంటర్నల్ ప్యానెల్ ప్రొటెక్షన్ ఉన్నాయని, ఈ ట్రీట్మెంట్స్ వాహనాల సౌందర్య ఆకర్షణను పెంపొందించ డమే కాకుండా పర్యావరణ పరమైన ప్రతికూలతలకు వ్యతిరేకంగా నిర్దిష్ట స్థాయి రక్షణను కూడా అందిస్తాయన్నారు. కస్టమర్‌లు తమ కారుకు కొత్త జీవం పోసే ఇంటీరియర్ ఎన్‌రిచ్‌మెంట్ మరియు ఎక్స్‌టీరియర్ బ్యూటిఫికేషన్ సేవల వంటి సమగ్ర సేవలను కూడా పొందవచ్చునని చెప్పారు.

మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: మేడే వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఏఐటియుసి చింతలపూడి ఏరియా గౌరవ అధ్యక్షులు టివిఎస్ రాజు సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా కార్మికులు జరుపు కునే మేడే దినోత్సవాన్ని హమాలీ ముఠా కార్మికులు, ఆశ,అంగన్వాడి వర్కర్స్ రైస్ మిల్ భవన నిర్మాణ కార్మికులు తదితర అసంఘటిత కార్మికులంతా ఘనంగా నిర్వహించా లన్నారు. కార్మిక పోరాటం ద్వారా 8 గంటల పని దినం కనీస వేతన చట్టాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. నేటి కేంద్ర ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ లుగా మార్చిందని విమర్శించారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కార్మిక వ్యతిరేకి బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

ఉప్పాడ బీచ్ రోడ్డులో తనిఖీలు ముమ్మరం

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : కాకినాడ ఉప్పాడ బీచ్ రోడ్డులో వెళ్లే వాహనాలను పోలీసులు సోమ వారం తనిఖీలు నిర్వహిస్తున్నారు. తనిఖీలు నిర్వహించే ఉప్పాడ రింగ్ రోడ్డు పాయింట్‌కి పోలీస్ జనరల్ అబ్జర్వర్ పాటిల్ విచ్చేశారు. ఇప్పటివరకు ఎన్ని వాహనాలు తనిఖీలు చేశారని, అని ఉన్న సంబంధిత రికార్డులపై ఆరా తీశారు. తీర ప్రాంత గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని అన్నారు. ఎన్నికల దృశ్య పటిష్టంగా తనిఖీలు నిర్వహించాలని స్థానిక పోలీసులకు తెలిపారు.

తైక్వాండో పోటీల్లో కలవచర్ల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - ఆలమూరు : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాస్థాయి టైక్వాండో పోటీల్లో ఆలమూరు మండలంలోని కలవచర్ల గ్రామానికి చెందిన విద్యార్థులు టైక్వాండో ఫైటింగ్ పోటీలలో మంచి ప్రతిభను కనబరిచినట్లు ఆ సంస్థ గ్రాండ్ మాస్టర్ టి అబ్బులు తెలిపారు. ఇటీవల కాకినాడ పట్టణంలోని విద్యుత్ నగర్ భాష్యం స్కూల్ ఆవరణము నందు నిర్వహించిన సబ్ జూనియర్ బాయ్స్ 30 కేజీల విభాగంలో పాలెపు మోక్ష వెంకట్, సిల్వర్ మెడల్ 35 కేజీల విభాగములో వడ్డి కార్తికేయ, సిల్వర్ మెడల్ గర్ల్స్ 20 కేజీల విభాగంలో పాలెపు లాస్యా, సిల్వర్ మెడల్, జూనియర్స్ బాయ్స్ 40 కేజీలు విభాగంలో గెద్దాడ జాయ్ కిరణ్, బ్రాంజ్ మెడల్ సాధించిన క్యాడ్ గర్ల్స్ విభాగంలో వడ్డి గిరిజ,గోల్డ్ మెడల్ జూనియర్స్ విభాగంలో మెరిపే సత్య కాంత్‌లు వివిధ బహుమతులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్ గౌరవ అధ్యక్షులు చల్లా ప్రభాకర్ రావు సీనియర్ మాస్టర్స్ వెంకటలక్ష్మి, కోచ్స్ టి కిరణ్, ఎం సత్యకాంత్ తదితరులు అభినందించారు.

రూ.5.20 లక్షల నగదు సీజ్

విశాలాంధ్ర - పెరవలి. : ఎన్నికల నేపథ్యంలో జరుగు తున్న నగదు తనిఖీల్లో భాగంగా పెరవలి తహశీల్దార్ కార్యాల యం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద నరసాపురం నుంచి విజయవాడ వెళ్లున్న కారులో తరలిస్తున్న 5లక్షల 20వేల రూపా యలకు

తగిన పత్రాలు చూపించని కారణంగా ఆనగదును సీజ్ చేసినట్లు యస్‌యస్ టీమ్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ నగదును అధికారుల సమక్షంలో పంచనామా నిర్వహించి పోలీస్‌స్టేషన్లో అప్ప గించినట్లు ఆయన చెప్పారు. ఈతనిఖీలలో పోలీస్ రెవెన్యు అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల పరిశీలకుల పరిశీలన

విశాలాంధ్ర - అనపర్తి : అనపర్తి మండలం కొప్పవరంలో 24, 25 పోలింగ్ కేంద్రాలను ఎన్ని కల పరిశీలకులు కె బాలసుబ్రమణ్యం సోమవారం పరిశీలించారు. మండ లంలో సమస్యాత్మక పోలింగ్ కేం ద్రాల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. 2019లో ఎదురైన

సమస్యలను దృష్టిలో పెట్టుకుని వీఆర్వోలకు సుబ్రహ్మణ్యం పలు సూచనలు చేశారు. దీనికి ముందు కెనాల్ రోడ్డులో ఏర్పాటుచేసిన ఎస్ ఎస్ టి చెక్ పోస్టులో రికార్డులను ఆయన పరిశీలించారు. శ్రీ రామారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, ఈవీఎం భద్రత, పోలింగ్ కేంద్రాల వివరాలను తహశీల్దార్ సునీల్ బాబు ఎన్నికల పరిశీలకులకు వివరించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి ఆఫీసులో ఆర్ఓఎం మాదిరి నియోజకవర్గంలోని పరిస్థితులను వివరించారు.

ఓటర్లలో చైతన్యం కోసమే స్వీప్ : ఎంపీడీఓ

విశాలాంధ్ర - పెద్దాపురం : ఓటర్లలో చైతన్యం కోసమే స్వీప్ కార్య క్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నా మని పెద్దాపురం ఎంపీడీవో మాదిరెడ్డి ఉషారాణి తెలిపారు. ఎన్నికల్లో ఓటిం గ్ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత

వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టమూరు గ్రామంలో సోమవారం నిర్వ హించిన స్వీప్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ బలమైన ప్రజా స్వామ్యం కోసం అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకునే దిశగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- నియోజకవర్గాల్లో విధులు కేటాయింపు
- మే, జూన్ నెలల్లో డీబీటీతోపాటు, ఇంటింటికి పింఛన్ పంపిణీ
- జిల్లా కలెక్టరు జె నివాస్

విశాలాంధ్ర - కాకినాడ : సాధారణ ఎన్నికలు-2024 నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను సోమవారం కలెక్టరేట్ ఎన్ఐసీ సెంటర్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె నివాస్, జిల్లా పరి శీలకులు ఎస్ గణేశ్, రాజేశ్ జోగ్ పాల్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబం ధించి పీవో, ఏపీవో, ఓపీవో, రెండో దశ ర్యాండమై జేషన్ ప్రక్రియ ద్వారా వివిధ నియోజకవర్గాల్లో విధులు కేటాయించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె నివాస్ తెలిపారు. ఎన్నికలు నిర్వహణలో పోలింగ్ సిబ్బందికి ఎటువంటి ఇబ్బం దులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా డి తిప్పే నాయక్, సీపీవో పి త్రినాథ్, ఎన్ఐసీ డైరెక్టర్ సీహెచ్ సుబ్బారావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

కాకినాడ కలెక్టరేట్‌లో పింఛన్ల పంపిణీ పై జిల్లా కలెక్టర్ జె నివాస్ అధికారులతో కలిసి సోమవారం పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మే, జూన్ నెలలో సామాజిక భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఫించన్లు డీబీటీ విధానంతో పాటు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి ఇంటింటికి పద్ధతిలో పంపిణీ చేస్తారని అన్నారు. జిల్లాలోని 2,80,662 పింఛన్ దారులలో 2,13,195 మందికి నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో ఫించన్ సొమ్ము జమ చేయడం జరుగు తుందన్నారు. మిగిలిన 67,467 మంది దివ్యాం గులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు, సైనిక పింఛన్ పొందేవారు, వితంతువులకు ఇంటి వద్దనే ఫించన్ సొమ్ము అందజేస్తారని అన్నారు. లబ్ధిదారులు ఎవరు పింఛన్ కోసం గ్రామ/వార్డు సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఈమేరకు ఎవరికి ఏ విధంగా పింఛన్ పంపిణీ చేయాలనే అంశంపై గ్రామ/వార్డు సచివాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఆయన వివరించారు. పంచాయితీ, వార్డు సెక్రటరీలు మంగళవారం బ్యాంకుల నుంచి పింఛన్ సొమ్ము డ్రా చేసుకుని మే 1 నుంచి పింఛన్ పంపిణీ చేస్తారన్నారు. డిబిటి పంపిణీ విధానంలో ఆధార్ నెంబర్‌కి అనుసంధానం చేసిన లబ్దిదారుల బ్యాంకు ఖాతాలోనే ఫించన్ సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. ఏదైనా కారణం చేతనైనా ఎవరికైనా బ్యాంకు ఖాతాలో పింఛన్ సొమ్ము జమ కాకపోతే అటువంటి వారి వివరాలను సేకరించి, మే 3వ తేదీ లోపు వారికి కూడా ఇంటి వద్దనే ఫించన్ సొమ్ము అందజేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫించన్ల పంపిణీపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం బ్యాంకులకు ఆదేశాలు జారీచేసిందన్నారు. . ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటర్లను చైతన్య పరుస్తూ ఆడియో, వీడియోల రూపంలో సందేశాలు, పాటలు రూపొందించడం జరిగిందని జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహి చేందుకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జె నివాస్, మీడియా ప్రతినిధులకు వివరించారు. సమావేశంలో డీఆర్వో డా డి తిప్పే నాయక్, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి నాగార్జున ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థికి పవన్‌కళ్యాణ్ అభినందన

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఏలేశ్వరం పర్యటనలో భాగంగా ఇటీవలే విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో 600 మార్కులకు 573 మార్కులు సాధించిన గీతశ్రీని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు ఆడ, మగ అనే భేదం లేకుండా ఉన్నత చదువులు చదివించాలని హితవు పలికారు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగు తాయని అన్నారు. చదువు ముగించుకున్న విద్యార్థులకు వారి అభిరుచికి అనుగుణంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

పోటీలో 12మంది అభ్యర్థులు

- ఇద్దరు ఉపసంహరణ

విశాలాంధ్ర - రాజానగరం : మే 13న రాజానగరం నియోజకవర్గంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలకు సంబంధించి 12 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో నిలిచారని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్వో) ఎ.చైత్ర వర్షిణి అన్నారు. నియోజవర్గ కేంద్రమైన రాజనగరంలోని ఆర్వో కార్యాలయంలో అసెంబ్లీ అభ్యర్థుల ఉపసంహరణ కార్యక్రమాలు సోమ వారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆర్వో మాట్లాడుతూ మొత్తం 18 మంది అభ్యర్థులకు 14 మంది ఉండగా వారిలో ఇద్దరు స్వతంత్ర అభ్యరులు బత్తుల బాలబ్రహ్మం, బత్తుల వెంకటలక్ష్మి తమ అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. దీంతో 12 మంది ఎన్నికల పోటీలో నిలిచినట్లు స్పష్టం చేశారు.తహశీల్దార్ షేక్ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ 12 మంది అభ్యర్థులతో పాటు నోట కూడా వుంటుందని తెలిపారు.

మామ, అల్లుళ్లే ప్రధాన పార్టీల రథసారథులు..

రసవత్తరం కొవ్వూరు రాజకీయం

విశాలాంధ్ర కొవ్వూరు : కొవ్వూరు నియోజకవర్గం రాజకీయాలలో వరుసకు మామ అల్లుళ్లు ఇద్దరు ప్రముఖులు ప్రధాన పార్టీల రథసా ధులుగా వ్యవహరిస్తున్నారు. దీంతో కొవ్వూరు రాజ కీయం రసవత్తరంగా నడుస్తోంది. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ ప్రస్తుతం ఎన్ని కలలో పోటీ పడుతున్నాయి. అయితే టీడీపీ ఏర్ప డిన నాటి నుంచి అభ్యర్థుల ఎంపిక దగ్గర నుంచి వారి విజ యం వరకు దొమ్మేరు జమీం దారులుగా పేరున్న పెండ్యాల కృష్ణబాబు, పెండ్యాల అచ్చి బాబులే పర్యవేక్షిస్తున్నారు వీరి ద్దరూ స్వయానా అన్నదమ్ములు. 1983లో రాష్ట్రంలో టీడీపీ ఏర్పడినప్పుడు ఆ ఏడాది జరిగిన ఎన్నికలలో టీడీపీ తరపున కృష్ణబాబు పోటీలో నిలిచి విజయం సాధించారు. ఈ విజయం వెనుక ఆయన సోదరుడు అచ్చిబాబు రథసారధిగా వ్యవ హరించారు అప్పటి నుంచి ఇప్పటికీ కొవ్వూరులో టీడీపీ తరపున ఎవరు బరిలోఉన్నా అచ్చి బాబే రథసారధిగా వ్యవహరిస్తున్నారు. 2009లో కొవ్వూరు నియోజకవర్గం ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ అయింది. అయినప్పటికీ కూడా అభ్య ర్థుల ఎంపిక దగ్గర నుంచి విజయం సాధించేవరకూ రథసారధిగా వ్యవహరిస్తూ వ్యూహాలను రచిస్తుంటారు.

ఈ నేపథ్యంలో వైకాపా ఆవిర్భావం తర్వాత కొంతకాలానికి టిడిపిలో ఉన్న కృష్ణ బాబు వైకాపాలో చేరారు. ఇప్పుడు కృష్ణ బాబు అల్లుడు రాజీవ్ కృష్ణ కొవ్వూరు నియోజకవర్గం వైకాపా బాధ్యతలు చూస్తున్నారు. 2019 నుంచి రాజీవ్ కృష్ణ రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల శాఖ సలహాదారుల వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2019 లో జరిగిన ఎన్నికలలో అప్పటి వైకాపా అభ్యర్థి ప్రస్తుత హోం మంత్రి తానేటి వనిత విజ యానికి నేతృత్వం వహించారు. ఈసారి ఎన్నిక లలో రాజీవ్ కృష్ణను సీఎం జగన్ వైకాపా పరిశీల కునిగా నియమిం చారు. తలారి విజయానికి రాజీవ్ కృష్ణ నేతృత్వం వహిస్తున్నారు.

కొవ్వూరుకు గోపాలపురం ఎమ్మెల్యే గా గతంలో ప్రాతినిధ్యం వహించిన ముప్పిడి వెంకటేశ్వరరావును చంద్రబాబు నాయుడు కొవ్వూ రు అభ్యర్థిగా పంపించారు. దీంతో అచ్చిబాబు యధావిధిగా రంగంలో దిగి తన వ్యూహాలను రచి స్తూ పార్టీ విజయానికి తనదైన శైలితో ముందుకు వెళ్తున్నారు. ఇక్కడ చెప్పుకోవాల్సింది ఏమిటంటే మామ అల్లుళ్లు రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల విజయానికి కృషి చేస్తున్నప్పటికీ మామ అచ్చిబాబు అంటే ఎనలేని మర్యాద గౌరవం ఉన్నాయి. అదే విధంగా మామ అచ్చి బాబుకు అల్లుడు రాజీవ్ కృష్ణ అన్నా అంతే ప్రేమాభిమానాలు కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో ఇరు పార్టీల నాయ కులు కార్యకర్తలకు ఏమాత్రం ఇబ్బందులు లేకుం డా ముందుకు సాగుతున్నారు.

వైసీపీలోకి భారీ చేరికలు

సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేణు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం శాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన పలువురు మంత్రి వైఎస్సార్సీపీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ సమక్షంలో వైసీపీలో చేరారు.మాజీ ఎంపీపీ, వైసిపి నాయకులు రేలంగి వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో శాటిలైట్ సిటీ గ్రామానికి చెందిన పసల సత్తి బాబుతో పాటు ఆయన మిత్ర బృందం పసల గంగ రాజు,పసల సూర్యచంద్ర రావు, దాసరి విష్ణు,రేలంగి రాజు, కొయ్యన సత్య శ్రీమన్నారాయణ, శివ, కొండమూరి సత్తిబాబు తదితరులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారందరికీ మంత్రి వేణు కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లా డుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా ఆ కష్టాలను కడత ేర్చేందుకు తోడుగా ఉంటామన్నారు. అభివృద్ధి కొనసా గాలన్న, ఇంటి వద్దకే సంక్షేమ ఫలాలు చేరాలన్నా మళ్లీ జగనన్నే ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో రేలంగి పెద్ద సత్యనారాయణ, వేముల యేసుబాబు, సత్యనారాయణ,బొమ్మి శ్రీను,గోర్ల రమణ,సూరంపూడి సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు

గోపాలపురం : నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ఆధ్వర్యంలో ఆదివారం వైసీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. గోపాలపురం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో భారీగా టీడీపీ, జనసేన మద్దతుదారులు వైఎస్సార్సీపీలో చేరారు. వారికి హోంమంత్రి తానేటి వనిత పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అందరూ కలిసికట్టుగా పని చేసి తానేటి వనితమ్మను అఖండ మెజార్టీతో గెలిపిస్తామని నినాదాలు చేశారు. జగనన్న ప్రభుత్వంలో జరుగుతున్న పాలన నచ్చి సంక్షేమ పథకాలను మెచ్చి పార్టీలకు అతీతంగా తమ కుటుంబాలకు జరిగిన మేలును గుర్తించి పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేగేశ్వరపురంలో తలారి ప్రచారం

విశాలాంధ్ర - తాళ్లపూడి : ప్రజలకు మరింత మేలు కలిగేలా జగనన్న ప్రకటించిన మేనిఫెస్టో ప్రకటిం చారని, చెప్పింది చేయటం, ప్రజలకు మేలు కల్పించటమే ధ్యేయంగా వైకాపా ప్రభుత్వం మరో సారి ఎన్నికలలో పాల్గొంటుందని కొవ్వూరు వైకాపా అభ్యర్థి తలారి వెంకట్రావు అన్నారు. మండల వైకాపా నాయకులు కార్యకర్తలు సోమవారం తలారి వేగేస్వరపురం బల్లిపాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని సాగించారు. ఈ సంద ర్భంగా తలారి మాట్లాడుతూ 2019 లో కంటే 2024 లో మరింత మేలు కలిగించేలా జగన్మోహన్ రెడ్డి పరి పాలన ఉంటుందని ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తను , రాజ మండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరిని గెలిపించాలని కోరారు. సీర్ల బ్రహ్మానందం, కాళ్ళ రమణ, ఉప సర్పం చ్ మదన్, నున్న కృష్ణ, పోసియ్య, అశోక్ పాల్గొన్నారు.

మేనిఫెస్టోను ఎవ్వరు నమ్మరు..

కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర- తాళ్ళపూడి : వైసీపీ ప్రకటించిన ఎన్ని కల మేనిఫెస్టోను ప్రజలు నమ్మరని కొవ్వూరు కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. గత ఎన్ని కల్లో మద్యపాన నిషేధం చేస్తానని, లేకుంటే తిరిగి వోట్ల దగనని చెప్పి, మళ్ళీ ఎన్నికల మేనిఫెస్టో ను ఎలా ప్రకటించావ్ ? అని కొవ్వూరు నియోజకవర్గ కూటమి అభ్యర్థి ముప్పిడి సూటిగా ప్రశ్నించారు. ఇటీవల వైకాపా విడుదల చేసిన మేనిఫెస్టో పై ముప్పిడి స్పందించారు. దఫా దఫాలుగా అమలు చేసే పథకాల్ని ఎవరూ నమ్మ రని, నేరుగా మేము 4000 రూపాయల పింఛను ఇస్తా మంటుంటే, జగన్ నువ్వు 3500 లు దఫ దఫాలుగా ఇస్తాననడమేమిటని అన్నారు.

రగొలపల్లిలో ముప్పిడి ప్రచారం

విశాలాంధ్ర - తాళ్లపూడి : ఒక్కసారి ఓటు వేయండన్న జగన్ మాట విని మోస పోయామని, అభివృద్ధి కావాలంటే చంద్రబాబు నాయుడే ముఖ్యమంత్రి కావాలని తను ప్రచారానికి వెళ్లిన ప్రతి చోటా ప్రజలు తనను కోరుతున్నారని కొవ్వూరు కూటమి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన సోమవారం పోచవరం, తుపాకుల గూడెం రాగోలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారానికి వచ్చారు.మరోసారి జగన్ మోసాలకు ఎవరూ మోసపో వద్దని రాజమండ్రి ఎంపీ అభ్యర్థిని పురంధరేశ్వరి కమలం గుర్తు పైన, ఎమ్మెల్యే అభ్యర్థినైన తనకు సైకిల్ గుర్తు పైన ఓటేసి గెలిపించాలని ముప్పిడి కోరారు. ఈ ప్రచారంలో చలపాటి ప్రకాష్, అనపర్తి ప్రసాద్, కాకర్ల సురేష్, ఐతం మణి కంఠ, కలిశెట్టి నాయుడు టీడీపీ సూరిబాబు, బీజేపీ నాయకుడు కొండేపటి చౌదరి, మాజీ సర్పంచ్‌లు రమేష్, రాము పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఇబ్బంది లేదు

ఎంపీడీవో నారాయణ

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : వేసవికాలంలో మండల ప్రజలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేదని కొత్తపల్లి ఎంపీడీవో నారాయణ తెలిపారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఆర్‌బ్ల్యూఎస్ జేఈ సంధ్య, విద్యుత్ శాఖ, తదితర అధికారులతో ఎంపీడీ సమావేశం నిర్వ హించారు. త్రాగునీరికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని మండల అధికారులకు ఎం పీడీవో సూచించారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని స్టోరేజ్ ట్యాంక్‌లో వేసవికి సరిపడా నీటిని నిల్వ ఉంచడం జరిగిందని ఆర్ బ్ల్యూఎస్ జేఈ తెలిపారు. విద్యుత్ సమస్య కూడా లేదని ఒకవేళ అటువంటి సమస్యలు ఉంటే అప్పటి కప్పుడు జనరేటర్ ఏర్పాటు చేసి త్రాగునీరు సరఫరా జరుగుతుందని ఆయన తెలిపారు. తాగునీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని ఎంపీడీవో ప్రజలను కోరారు.

చివర ఘట్టం వరకు సైనికుల్లా పని చేయండి

విశాలాంధ్ర - పిఠాపురం : ఎన్నికల సమయం చివర ఘట్టానికి చేరుకున్నా మని ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేసి వైసీపీ విజయానికి కృషి చేయాలని, పిఠాపురం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే విద్యార్థిని వంగా గీతా విశ్వనాథ్ నాయకులకు పిలుపునిచ్చారు. సోమవారం పిఠాపురం వైసిపి పార్టీ కార్యాలయ సమీపంలో పిఠాపురం నియోజవర్గ వైకాపా కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రజల వద్దకు వెళ్లి వైసిపి అభ్యర్థిని గీత విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హామీల అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఆంధ్ర రాష్ట్రం విభజన సమయంలో ఇచ్చిన హామీలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీరుకొండ సత్యనారా యణ అన్నారు. ఈ మేరకు ఆయన మండలంలోని ఎర్రవరం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 సంవత్సరాల పాలనలో రాష్ట్రం 20 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక హోదా ద్వారా పరిశ్రమలు స్థాపించి యువతకి ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తామని, వెనుక బడ్డ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ అమలు వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ఎంఎం పల్లంరాజు గెలిపించాలని కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొయ్యేటి సూర్యప్రకాశరావు, కొప్పన కోటేశ్వరరావు, కరణం శ్రీనివాస్, మొయ్యేటి నారాయణ, తాతపూడి జార్జి రాజు కార్యకర్తలు ఉన్నారు.

నూతన గ్రేడ్ టొయోటా రూమియన్ విడుదల

విశాలాంధ్ర - రాజమండ్రి : టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకేఎం), ఈరోజు అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జీ - ఏ టీ ధరతో పాటు ఈ- సీ ఎన్ జీ బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన

జీ - ఏ టీ : వేరియంట్ దాని సాటిలేని స్థలం , సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన మరియు ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియాన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. టికేయం తాజా ఆఫరింగ్‌ను అత్యంత ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధర రూ. 13,00,000. డెలివరీలు మే 5 నుండి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ. 11,000/- బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్ లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు. టికేయం వైస్ ప్రెసిడెంట్ - సేల్స్ అండ్ స్ట్రాటజిక్ మార్కెటింగ్ , శబరి మనోహర్ మాట్లాడుతూ టొయోటా రూమియన్ లైనప్‌కి కొత్త గ్రేడ్‌ను జోడించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. జీఏటీ వేరియంట్ బుకింగ్‌లు ఇప్పుడు తెరవబడ్డాయన్నారు. ఆగస్ట్ '23లో విడుదల చేసినప్పటి నుండి, టయోటా రూమియన్ కస్టమర్లలో ఉత్సాహాన్ని సృష్టించిందన్నారు. ఆరోగ్యకరమైన బుకింగ్‌లకు దారితీసింది అని అన్నారు

జగ్గంపేట బరిలో 14 మంది

విశాలాంధ్ర - జగ్గంపేట : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జగ్గంపేట అసెంబ్లీ స్థానానికి 14 మంది బరిలో ఉన్నారు. ఈ అభ్యర్థుల్లో తెలుగు దేశం పార్టీ తరపున జ్యోతుల వెంకట అప్పారావు అనే నెహ్రూ, బహుజన సమాజ్ పార్టీ తరపున జుత్తుక నాగేశ్వర రావు, నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున మరోతి, శివ గణేష్, వైఎస్ఆర్ సీపీ తరపున తోట నరసింహం, లేబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున సాదే నరేంద్రబాబు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ఇండియా తరుపున కొత్తపల్లి సూరిబాబు, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున చిట్టూరి నాగలక్ష్మి, జై రామ్ భారత్ పార్టీ తరపున వల్లూరి సత్యానందం, స్వతంత్ర అభ్యర్థులుగా బలిరెడ్డి సత్యానందం, పాటంశెట్టి సూర్యచంద్ర, సుంకుమళ్ళ అప్పారావు బొడ్డేటి వీరబాబు, దొమ్మేటి కుసులన్న, కల్దారి రాణి ఉన్నారు. జనసేన రెబల్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సూర్యచంద్రకు గాజు గ్లాస్ గుర్తు రావడంతో సూర్యచంద్ర ఆయన అభిమానులు వర్షం వ్యక్తం చేశారు. కష్టం ఫలించింది-సూర్యచంద్ర మేము ఐదేళ్లపాటు పడ్డ కష్టం ఫలించిందని, దేవుడు కరుణించాడని జనసేన రెబల్‌గా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి సూర్యచంద్ర అన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : కాంగ్రెస్ అధికారం లోకి వస్తే ఉపాధి కూలీల వేతనం రూ. 400 పెంచు తారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పలగుప్తం మండ లంలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిం చారు. అమలాపురం అసెంబ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితాబత్తుల సుభాషిణి తన ప్రచారంలో భాగంగా ఉపాధి కూలీలకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ లను వివరించి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థించారు. విజయలక్ష్మి, రెడ్డి బాబు, అర్జునరావు, హరిబాబు, నిమ్మకాయల ప్రసాద్, మహబూబ్ షకీలా, కుమార్, సింగ్ పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

వేంపాటి రామకృష్ణారెడ్డి, S/o. ఆదినారాయణ రెడ్డి, (వయస్సు 63) అను నేను అనపర్తి మండలం అనపర్తి గ్రామంలో నారాయ్య నూతివీధిలో అద్దె ఇంటినుండి డి.ఆర్.కె నగర్ లక్ష్మీ మౌనిక అపార్ట్‌మెంట్ (నెం:301)లో కొనుగోలు చేసిన సొంత ఇంటిలోకి మారే సమయంలో నా పాస్ పోర్ట్ (నెం: A 5822 309) వేస్ట్ పేపర్స్‌తో పాటు పోయినది.కావున ఎవరికైనా దొరికిన ఎడల నాకు అందచేయవసిందిగా కోరుచున్నాను.

మేడపాటి రామకృష్ణారెడ్డి,
తండ్రి ఆదినారాయణ రెడ్డి,
ఫోన్ నెంబర్లు: 9177469557,
ఆధార్ కార్డు నెంబరు: 2519 5338 8515
పాస్ పోర్ట్ (నెం: A5822 309)

సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తాం

- ఎన్నికల ప్రచారంలో పవన్ కళ్యాణ్
- రోడ్ షోకు పోటెత్తిన యువత, మహిళలు

విశాలాంధ్ర - బ్యూరో, కాకినాడ : రాష్ట్రంలో వచ్చేది "జనసేన, తెలుగుదేశం, బీజేపీ" కూటమి ప్రభుత్వమేనని...వైసీపీ చిత్తు చిత్తుగా ఓడిపోవడం ఖాయమని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. అరటి పండు తొక్క ప్రభుత్వాన్ని చెత్త బుట్టలో పడేసే రోజులు దగ్గర పడ్డాయన్నారు. సాగు నీటి ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. సోమవారం పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ ప్రచారంలో పిఠాపురం తెలుగు దేశం ఇంఛార్జి ఎస్‌విఎస్ఎన్ వర్మ, కాకినాడ లోక్ సభ ఎన్‌డిఏ. అభ్యర్థి తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పిఠాపురం బీజేపీ కృష్ణంరాజు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "రాష్ట్రం బాగుండాలి, ప్రజలకు మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించే వాడిని. అది దృష్టిలో పెట్టుకొనే 2014లో ఏమీ ఆశించకుండా తెలుగుదేశం, బీజేపీలకు మద్దతు ఇచ్చానని వారి గెలుపునకు కృషి చేస్తున్నానని అన్నారు.

ఎన్ని కష్టాలు ఎదురైనా ఆయన మోహంలో ప్రశాంతత పోలేదు : ఇలాంటి నాయకుడు ఉండటం వల్లే ఎన్ని సంక్షోభాలు ఎదురైనా టీడీపీ క్యాడర్ చెక్కు చెదరలేదు. ధర్మో రక్షతి రక్షితః అంటే ధర్మాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది. రాజమండ్రి జైల్లో చంద్రబాబుతో మాట్లాడి వచ్చిన తరువాత మనసుతో స్పందించి పొత్తు ప్రకటన చేశాను. నైరాశ్యంలో ఉన్న తెలుగుదేశం క్యాడర్‌కు అండగా నిలబడ్డాను. 2021లోనే చెప్పాను.. వైసీపీ వ్యతిరేక ఓటు చీలనివ్వనని అందులో భాగంగానే మమ్మల్ని మేము తగ్గించుకొని పొత్తు పెట్టుకున్నాం. వర్మని చట్ట సభలకు పంపించే బాధ్యత తీసుకుంటాం.

వైసీపీకి ఓటు వేస్తే మన ఆస్తులు పోతాయి : జగన్ మన భూములు దోచుకోవడానికి ప్రమాదకరమైన జీవోలు తీసుకొస్తున్నాడు. ఇది వరకు దున్నేవాడిదే భూమి అనే వారు. ఇప్పుడు వైసీపీకి ఓటు వేస్తే దున్నని భూమి కూడా వైసీపీ నాయకులకు వెళ్లిపోయేలా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొస్తున్నాడు. వైసీపీకి ఓటు వేస్తే అందరి ఆస్తులు పోతాయి. మన భూములకే దిక్కు లేదంటే అసైన్డ్ భూముల పరిస్థితి ఏంటీ? ఎత్తిపోతల పథకాలకు డబ్బులు లేవు కానీ ఒక్క మద్యంలోనే వేలకోట్లు దోచుకున్నారు.

ర్యాలీలో పోటెత్తిన జనం : పిఠాపురం నియోజకవర్గంలో జనసేన ప్రభంజనం ఖాయమైపోయింది. పవన్ కళ్యాణ్ ప్రచారానికి అడుగు కదిపితే మద్దతుగా పదం కలుపుతూ ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారు. సోమవారం పిఠాపురం మండల పరిధిలోని గ్రామాల్లో నిర్వహించిన రోడ్ షో అందుకు నిలువెత్తు నిదర్శనం. పవన్ కళ్యాణ్ రాక సమాచారం తెలుసుకున్న పిఠాపురం గ్రామీణులు రోజు వారీ పనులు మానుకుని మరీ ఆయనకు అడుగడుగునా ఆత్మీయ స్వాగతం పలికారు.

ప్రజల మనిషి పవన్ కళ్యాణ్

ఎన్నికల ప్రచారంలో సురక్ష హాస్పిటల్ వైద్యుడు శ్రీనివాస్

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ప్రజల కష్టాలను అర్థం చేసుకొని తన కష్టార్జితాన్ని నష్టపోయిన కౌలు రైతులకు అందించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు ఓటు వేసి గెలిపించాలని, జనసేన పార్టీ నాయకులు సురక్ష హాస్పిటల్ వైద్యులు జ్యోతుల శ్రీనివాస్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం అమరవిల్లి గ్రామంలో జనసేన నాయకులు, కార్యకర్తలతో ఆయన ఇంటింటికి పర్యటించి పవన్ కళ్యాణ్‌ను గెలిపించాలని కోరారు. పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పదంలో నడవాలంటే కూటమి అభ్యర్థి జనసేనను గెలిపించాలని కోరారు.

సమాజంలో ఉన్నతమైన వ్యక్తి 'ఎల్ఐసి ఏజెంట్ '

- షరతులు లేని సంక్షేమ ఫలాలు అందిస్తాం
- కూటమి ఎమ్మెల్యే అభ్యర్దులను కలిసిన భారత భీమా ఏజెంట్లు

విశాలాంధ్ర - రాజానగరం : సమాజంలో ఉన్నతమైన వృత్తిలో వున్న వ్యక్తులైన 'ఎల్ఐసి ఏజెంట్లు'ను అన్ని విధాల అండగా ఉంటామని రాజమహేంద్రవరం అర్బన్ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వాసు అన్నారు. రాజమహేంద్రవరంలోని భారత భీమా సంస్థ రూరల్ బ్రాంచ్ (ఎల్ఐసి) లియాఫి యూనియన్ అధ్యక్షులు అదిమూలం సాయిబాబా ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు ,ఏజెంట్లు కలిసి స్థానిక ఎల్ఐసి రూరల్ బ్రాంచ్ నుండి ర్యాలీగా తరలి వెళ్లి ఆదిరెడ్డి నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. దీనిలో భాగంగా ఏజెంట్లు ఎదుర్కుంటున్న సమస్యలు వివరించారు. జీఎస్టీ అంశాన్ని తెరపైకి తెచ్చారు.కమ్యూనిటీ భావనాన్ని నిర్మించాలని విజప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ డి ఏ కూటమితో చంద్రబాబు ప్రభుత్వం నిర్మిస్తారని అనంతరం ఏజెంట్లు ఉన్నతికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. షరతులు లేని సంక్షేమ ఫలాలను ప్రతి ఒక్క కుటుంబానికి అందిస్తామని తెలిపారు. అలాగే రాజమహేంద్రవరం గ్రామీణ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి నీ మర్యాద పూర్వకంగా కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు.దీనిలో భాగంగా గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్రంలో హిరణ్యక్షుడు పాలన నడుస్తుందని రానున్న ఎన్నికల్లో కూటమి గెలిచి, భీమా పరంగా ఎదుర్కుంటున్న సమస్యలకు చెక్ పెడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇరుగుల రవి కుమార్, వై.రామ్మోహన్,కొత్త సత్యనారాయణ, ఏజెంట్లు ఏ.స్వామి, గండేపల్లి వెంకటరావు, ఉదయ్ భాస్కర్, కృష్ణ, మల్లిఖార్జునరావు, కృష్ణారావు, రాపాక మోషే, యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు

వైసీపీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర - అనపర్తి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి అన్నారు. సోమవారం బతుకులూరులో ఆదిలక్ష్మి ఇంటింటికి వెళ్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి, పథకాలను ఓటర్లకు వివరించారు. ఫ్యాన్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్లు నల్లమిల్లి కాంతమ్మ,గొల్లు హేమతులసి, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు దగ్ధం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలో గల చినకొండేపూడి గ్రామ పంచాయితీ పరిధిలో ఎస్ సి పేటలో సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇళ్లు దగ్ధం అయ్యాయి. దీనిపై వి ఆర్ ఓ రమేష్ మాట్లాడుతూ చినకొండేపూడి గ్రామానికి చెందిన చిడిపి మురళి అనే వ్యక్తి ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అయ్యింది అన్నారు. దీని విలువ సుమారు 70వేల రూపాయల ఉంటుందని అన్నారు. అలాగే ప్రభుత్వం నుండి 20 కేజీల బియ్యం అందచేశారరని అన్నారు. అలాగే పై అధికారులకు జరిగిన నష్టం పై రిపోర్ట్ పంపించడం జరిగింది అని అన్నారు.

ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న బండారు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రం ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక గ్రామంలో ప్రారంభమైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తానని ప్రకటించడంతో ప్రేరవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బండారు సత్యానందరావుకి గ్యాస్ సిలెండర్లతో మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ కరపత్రాలను పంపిణీ చేశారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గంటి. హరీష్ ను, తనను గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ శ్రేణులంతా కృషి చేసి ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటరాజు(గబ్బర్ సింగ్), వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నంసింహారావు, టీడీపీ, జనసేన, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి అభ్యర్థి నల్లమిల్లి రోడ్ షో

విశాలాంధ్ర - అనపర్తి : రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎన్డీఏ కూటమి బిజెపి అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి, అనపర్తి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి బిజెపి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనపర్తి మండలంలో రోడ్ షో నిర్వహించారు.సోమవారం పులగుర్త విచ్చేసిన పురంధేశ్వరికి ఎన్‌డి ఏ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.అనంతరం పురంధేశ్వరి,రామకృష్ణారెడ్డి రామకోట నుండి పెడపర్తి, కుతుకులూరు, రామవరం, మహేంద్రవాడ,పొలమూరు, అనపర్తి మీదుగా దుప్పలపూడి,పీరా రామచంద్రపురం వరకు ఎన్‌డి ఏ కూటమి నేతలు, కార్యకర్తల కోలాహలంతో ప్రచార వాహనం మీద రోడ్ షో దిగ్విజయంగా కొనసాగింది.

ఎన్నికల వ్యయం నమోదు : వ్యయ పరిశీలకులు ఆసీఫ్

విశాలాంధ్ర - కాకినాడ : ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన సమాచారాన్ని పక్కాగా నమోదు చేయాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆసీఫ్ ఆదేశించారు. సోమవారం ఆయన నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో కాకినాడ సిటీ నియోజకవర్గ ఎన్నికల నిర్వహణా కార్యాలయాన్ని రిటర్నింగ్ అధికారి జె వెంకటరావు, ఇతర అధికారులతో కలిసి సందర్శించారు. అక్కడ ఎన్నికల వ్యయాన్ని నమోదు చేసేరికార్డులను పరిశీలించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అభ్యర్థుల ఖర్చుల వివరాలను సమగ్రంగా రికార్డు చేయాలని ఆదేశించారు.

కాంగ్రెస్ అభ్యర్థి గిడుగుకు బీమా ఉద్యోగులు సంఘం మద్దతు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : రాజమండ్రి పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్న గిడుగు రుద్రరాజును అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘము(ఏఐఐఈ ఎ)సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో ఎల్ఐసి ఉద్యోగులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలిచిన తరవాత జీవిత బీమా పాలసీలు మరియు ఆరోగ్య బీమా పాలసీ ల పై ప్రస్తుతం విధిస్తున్న 18శాతం జీఎస్టీ తగ్గించాలని కోరారు.జీవిత బీమా రంగం పూర్తి స్థాయి లో ప్రభుత్వ రంగంలో కొనసాగడానికి వీలుగా చర్యలు చేపట్టాలని విజప్తి చేశారు. జీవిత బీమా పాలసీల ప్రీమియంల పై ప్రత్యేక ఆదాయ పన్ను రాయితీలు కల్పించడం ద్వారా ఎక్కువ మంది ప్రజలు బీమా పాలసీలు తీసుకొని పొదుపు చేయడం, బీమా రక్షణ పొందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సల్ పెన్షన్ పథకం ద్వారా అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులు అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని, నాలుగు సాధారణ ప్రభుత్వ బీమా రంగ సంస్థలను కలిపి వేయాలని, అందులో ఉద్యోగులకు ఫ్యామిలీ పెన్షన్ సౌకర్యం 30శాతం పెంచాలని కోరుతూ విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారత భీమ ఉద్యోగుల సంఘం రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు జి.రాంబాబు,ప్రధాన కార్యదర్శి యమ్.కోదండరామ్, నాయకులు, మాథ్యూస్, శ్రీనివాస్, సాయిబాబా, గన్నేయ్య, విశ్వనాథ్, భరణి, బి.శ్రీనివాసరావు, పి.యస్.యన్.రాజు పాల్గొన్నారు.

రామచంద్రపురం నియోజకవర్గం పోటీలో 13 మంది అభ్యర్థులు

విశాలాంధ్ర - కాజులూరు : సార్వత్రిక ఎన్నికలలో చివరి రోజు సోమవారం ఉపసంహరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం 13 మంది అభ్యర్థులు ఎన్నికలలో పోటీ చేయుటకు అర్హత పొంది ఉన్నారని రామచంద్రపురం నియోజకవర్గ ఎన్నికల టర్నింగ్ అధికారి మరియు ఆర్డీవో ఎస్ సుధా సాగర్ తెలిపారు. రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వారి కార్యాలయంలో రాజకీయ పార్టీ అభ్యర్థులకు పోలింగ్ ఏజెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమావేశంలో అభ్యర్థులకు పార్టీ గుర్తులు కేటాయించామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు వారి పార్టీ గుర్తు లను స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల కమిషన్ ఇచ్చినటువంటి గుర్తులను అభ్యర్థులకు తెలియజేసి వారికి కావలసిన గుర్తులను కేటాయించామన్నారు.

మేడేను జయప్రదం చేయాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో మేడే జయప్రదం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య సోమవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. 1886 సంవత్సరం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పనిదినం కోసం పెద్దఎత్తున పోరాటం చేశారని పేర్కొన్నారు. 8 గంటల పనిదినం సాధించిన రోజే మేడే అన్నారు. 138 సంవత్సరాలుగా సాధించుకున్న హక్కులు కనుమరుగయ్యే పరిస్థితి నేడు కనబడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కష్టాలు, బాధలు, వేతన సమస్య, కనీస వేతనం సమస్యల పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. దుకాణాల్లో 12 నుంచి 15 గంటలు పని చేస్తున్నారన్నారు. జిల్లాలో కార్మికుల ఓట్లు కోసం పాలకులు పాకులాడుతున్నారని విమర్శించారు . పాలకులు ఏనాడు విధులు, సమస్యలు, పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మండల,పట్టణ, డివిజన్, కార్పొరేషన్ లలో గల సీపీఐ, ఏఐటీయూసీ శాఖలు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యుత్ మీటర్ రీడర్స్ డిమాండ్లను అమలు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల

విశాలాంధ్ర -భీమవరం: పాతికేళ్లుగా చాలీచాలని వేతనంతో బతుకుతున్న విద్యుత్ మీటర్ రీడర్స్ డిమాండ్లను నెరవేర్చాలని, విద్యుత్ సిఎండి విజయానంద్ ఇచ్చిన ఉత్తర్వులను క్షేత్ర స్థాయిలో వెంటనే అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ పశ్చిమగోదావరి జిల్లా గౌరవాధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కోనాల భీమారావు విజ్ఞప్తి చేశారు. సోమవారం విద్యుత్ మీటర్ రీడర్స్ నాయకులతో కలిసి కోనాల విద్యుత్ డిఇ కార్యాలయం అధికారి డి.శ్రీనివాసరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోనాల మాట్లాడుతూ గతంలో సిఎండి మినిట్స్ లో పొందుపర్చిన అంశాలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఎస్క్రో అకౌంట్ ద్వారా నేరుగా వేతనాలు అందచేస్తామని, పన్నెండు రోజుల పని దినాలను అమలు చేస్తామని, పని భారం తగ్గిస్తామని, మీటర్ కమీషన్ రేటు పెంచుతామని మీటర్ రీడర్స్‌కు సిఎండి ఇచ్చిన మినిట్స్ అమలులోకి తేవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ మీటర్లు రానున్న నేపథ్యంలో వారి ఉపాధి పోకుండా ఐటిఐ చదివిన వారికి షిఫ్ట్ ఉద్యోగులుగా, పదవ తరగతి చదివిన వారికి వాచ్‌మెన్, అటెండర్లుగా ఉద్యోగాలిస్తామని ఇచ్చిన హామీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోనాల విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సీతారాం ప్రసాద్, అసోసియేషన్ జిల్లా కోశాధికారి కె.మల్లేశ్వర రావు, డివిజన్ అధ్యక్షుడు పి.జాకబ్, నాయకులు సిద్రా వంశీ, అఖిలరాజు, మునికుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

రాజోలు ఎన్నికల బరిలో 10మంది

విశాలాంధ్ర - రాజోలు : సార్వత్రిక ఎన్నికలు 2024 సంబంధించి రాజోలు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల బరిలో 10 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారని ఆర్వో నూపూర్ అజయ్ తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరిగిందన్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థికి టెలివిజన్ గుర్తు, జాతీయ జనసేన పార్టీ అభ్యర్థికి పెన్ స్టాండ్, ఇండిపెండెంట్ అభ్యర్థులు కొండేటి ప్రభాకర్ రెడ్డికి బ్యాట్, పోతుమూడి అలివేలు మంగతాయారుకు సిసి టివి కెమెరా, బొడ్డపల్లి నాగేశ్వరరావుకు కొబ్బరి తోట, జయప్రకాష్ బకెట్ గుర్తులు ఎన్నికల కమిషన్ కేటాయించిందని తెలిపారు.

రాజకీయ విలువలు కనుమరుగవుతున్నాయా..!

మసకబారుతున్న చింతలపూడి నియోజకవర్గ రాజకీయ చరిత్ర

విశాలాంధ్ర-లింగపాలెం: ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రాజకీయాలకు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న చింతలపూడి నియోజకవర్గంలో కొనసాగుతూ వస్తున్న రాజకీయ విలువలు పక్కదోవ పడుతున్నాయా? అనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇటీవల నియోజకవర్గంలో నామినేషన్ల సందర్భంగా నెలకొన్న పరిస్థితులు దీనికి ఉదాహరణగా ఉన్నాయి. ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నియోజకవర్గంలో 1983నుంచి 2004 వరకు కోటగిరి విద్యాధరరావు ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించేవారనేది తెలిసిందే. రెండు దశాబ్దాల పాటు నియోజకవర్గంలో పార్టీలకంటే వర్గాలకే ప్రాధాన్యత ఉండేది. కోటగిరి విద్యాధరరావు వర్గం, మండలపు సత్యనారాయణ వర్గం మాత్రమే నియోజక వర్గంలో ఉండేవి. కోటగిరి విద్యాధరరావు ఎమ్మెల్యేగా ఎన్నికై మంత్రిగా కొనసాగుతున్న సమయంలో ఈయనకు పోటీగా ఉన్న మండలపు సత్యనారాయణ ప్రతి పక్షంలో ఉంటూ దీటుగా రాజకీయాలను ఎదు ర్కొనేవారు. రెండు వర్గాల మధ్య పోరు హోరాహోరీగా ఉండేది. ఒకరికి అధికారం ఉన్నా, మరొకరికి అధికారం లేకపోయినా విలువలు నిలుపుకుంటూ పోరాటం చేసుకునేవారు. ఈ రెండు దశాబ్దాల పాటు జరిగిన రాజకీయ పరిస్థితులు ఉమ్మడి రాష్ట్రంలోనే చరిత్రలో నిలిచిపోయేలా ఆదర్శంగా ఉండేవి. వీరిరువురు ఏనాడు వ్యక్తిగతమైన దూషణలు చేసుకోలేదు. ఆదర్శ ప్రాయంగా రాజకీయాలు కొనసాగించేవారు. రెండు వర్గాలుగా ఉన్న ఈ నాయకుల మధ్యఉన్న పోరు రాజకీయంగానే ఉండేది. మంత్రిగా ఉన్న కోటగిరి విద్యాధరరావు తన ప్రత్యర్థివర్గంగా ఉన్న మండలపు సత్యనారాయణను వ్యక్తిగతంగా అమితంగా గౌరవించేవారు. నియోజకవర్గ రాజకీయాలకు మఠం గూడెం కేంద్రంగా ఉండేది. రాష్ట్ర స్థాయి నాయకులు ఈ గ్రామంలో ఉంటూ రాజకీయ కార్యకలాపాలు చేస్తుండేవారు. ఈ రెండు వర్గాలు తమ వర్గీయులకు అండగా ఉండేందుకు తీవ్రంగా కృషి చేసేవారు. ఒకవర్గానికి నాయకత్వం వహిస్తున్న మండలపు సత్యనారాయణది మఠంగూడెం. మంత్రి హోదాలో ఉన్న కోటగిరి విద్యాధరరావు తన పట్టును నిలుపు కునేందుకు పరిణామాలను బట్టి మఠంగూడెంలోనే ఎక్కువగా ఉండేవారు.అయినప్పటికీ మండలపు సత్యనారాయణపై ఉన్న గౌరవంతో మండలపు సత్యం ఇంటి ముందు నుంచి అధికార హోదాలో వెళ్ళనని తమ వర్గీయులకు చెప్పేవారు. ఇదే పద్ధతినే మంత్రి కోటగిరి అనుసరించారు. 1999లో తన ప్రత్యర్థి సత్యనారాయణ నివాసం ముందునుంచి తన వర్గానికి చెందిన నాయకుని నివాసానికి వెళ్లాల్సి వచ్చింది. తప్పని పరిస్థితి రావడంతో మంత్రిగా ఉన్న కోటగిరి తన హోదా, దర్పాన్ని విడిచి సాదా సీదాగా ప్రత్యర్థి మండలపు సత్యనారాయణ ఇంటి ముందు నుంచి అవతలికి వెళ్లారు. ఆనాడు మంత్రిగా కోటగిరి పాటించిన విలువలను ప్రతి ఒక్కరు ప్రశంసించడంతో పాటు మండలపు సత్యం సైతం అభినందించారు. అప్పటి పరిస్థితుల్లో అలా ఉండేవి. రాజకీయాలు ఆదర్శంగా నిలిచేవి. ఈఉద్దండులిద్దరూ ఇప్పుడు రాజకీయాలలో లేకపోవడం నియోజకవర్గంలో కొంత అనిశ్చితి నెలకొన్న మాట వాస్తవమని రాజకీయ వర్గాల నుంచి వినిపిస్తున్న మాట. కోటగిరి విద్యాధరరావు మృతి చెందటం, మండలపు సత్యనారాయణ వయోభారంతో ఇంటికే పరిమితం అయ్యారు. ఆనాడు రాజకీయ ఉద్దండులుగా ఉన్న వీరు ఇరువురు పాటించిన రాజకీయ విలువలు సంప్రదాయాలు చరిత్రలో నిలిచిపోయాయి.

చరిత్ర కలిగిన ఈ నియోజకవర్గంలో వీటికి విరుద్ధంగా రాజకీయ ఇప్పుడు పరిస్థితులు నెలకొనటం తో సర్వత్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు నెల కొన్న పరిస్థితులు నియోజకవర్గానికి మంచిది కాదని రాజకీయ విశ్లేషకులు హితవు పలుకుతున్నారు. రాజకీ యాలు రాజకీయంగానే ఉండాలి గాని వ్యక్తిగతం వైపు మళ్లకూడదనేది విశ్లేషకుల అభిప్రాయం. జరుగుతున్న పరిణామాలకు ఫుల్‌స్టాప్ లేకపోతే నియోజకవర్గానికి మచ్చ ఏర్పడే ప్రమాదం ఉందనేది ప్రతి ఒక్కరి అభిప్రాయం.

రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తి

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: సాధారణ ఎన్నికల పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ పూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ కృష్ణకాంత్ పాఠక్, ఎస్.ఎ రామన్, సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఏలూరు జిల్లా పరిధిలోని 1751 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బందిని కేటాయించామని అన్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా ఎన్నికల సిబ్బందిని కేటాయించామని తెలిపారు. 1926 ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 1926 అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 6689 ఇతర పోలింగ్ సిబ్బంది కలిపి మొత్తం 10,541 మందిని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కేటాయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ డి. పుష్పమణి, డిఇఓ అబ్రహం, ఎన్ఐసి అధికారి శర్మ, కలెక్టరేట్ ఏవో కాశీవిశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

గుర్తుల కేటాయింపులో జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర - తూర్పుగోదావరి : నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ అనంతరం గుర్తుల కేటాయింపు విషయంలో ప్రత్యేక జాగ్ర త్తలు తీసుకోవాలని, ప్రత్యేక కేటగిరిగా గుర్తించిన వారికి సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కోసం రిటర్నింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో అందు బాటులో ఉన్న ఉద్యోగుల సేవలు వినియోగించు కోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత స్పష్టం చేశారు. సోమవారం ఉదయం కలెక్టర్ విడిది కార్యాలయం నుంచి రిటర్నింగ్ అధికారులతో కల్టక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, మే ఒకటవ తేదీన కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నియమావళిని అనుసరించి ప్రత్యేక కేటాగిరిగా పేర్కొన్న వారికి ఇంటి వద్దనే సామాజిక భద్రత పెన్షన్ల నగదు పంపిణీ కోసం చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 26 శాతం మంది ఉన్నారని, ఇందుకోసం క్షేత్ర స్థాయిలో కార్యచరణ రూపొందించడం, అందుకు అనుగుణంగా సచివాలయ సిబ్బంది తో పాటు ఇతర శాఖల ఉద్యోగులు సేవలు ఉపయోగించు కోవాల్సి ఉందన్నారు. ఈ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుసరించాల్సి ఉందన్నారు.ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు అనుగుణంగా గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలు, తదుపరి గుర్తింపు పొందిన అన్ రిజిస్టర్ రాజకీయ పార్టీలు, గుర్తింపు పొందని రాజకీయ పార్టీలు , స్వతంత్ర అభ్యర్థులుగా వారీగా మూడు కేటగిరి లుగా బ్యాలెట్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు , ఎలక్షన్ డిప్యూటి తహసీల్దార్ ఎమ్. సునీల్ కుమార్ లు విడిది కార్యాలయం నుంచి హాజరు కాగా, మిగిలిన రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

ఊహించని రీతిలో పిఠాపురం అభివృద్ధిచేస్తా

రోడ్ షోలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రోడ్ షో ఘనంగా జరిగింది. పవన్ రోడ్ షోకు వివిధ గ్రామాల నుండి భారీ ఎత్తున వేలాదిమంది జనసైనికులు తరలివచ్చారు. గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో మొదలైన కార్యక్రమం వన్నెపూడి, కొడవలి, వెల్దుర్తి, దొంతమూరు, జమ్ములపల్లి, మీదుగా, విరవ, మల్లం, జల్లూరు, కందరాడ, కుమారపురంలో ముగిసింది. ఈ కార్యక్రమంలో పవన్‌కు భారీ ఎత్తున గజమాలతో ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు, పిఠాపురం అభివృద్ధి చేసే బాధ్యత తమదని ఊహించిన రీతిలో పిఠాపురం అభివృద్ధి చేసి చూపిస్తానని పవన్ అన్నారు. గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసిఎంపీగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ని, ఎమ్మెల్యేగా నన్ను గెలిపించుకోవాలని ప్రజలను పవన్ అభ్యర్థించారు. పవన్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే వర్మ టీడీపీ క్యాడర్, బీజేపీ నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు.

వైఎస్ షర్మిల రోడ్‌షో



విశాలాంధ్ర - కాకినాడ : కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైయస్‌షర్మిల కాకి నాడ మెయిన్ రోడ్డులో సోమవారం రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. అలాగే ఇండియా కూటమిలో భాగస్వామ్యమైన సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అచ్చంపేట జంక్షన్ వద్ద ప్రారంభమైన ఈ రోడ్ షో భానుగుడి సెంట్రల్ చేరుకుని షర్మిలా మాట్లాడుతూ ఈ పదేళ్లలో అభివృద్ధి ఏమి జరగలేదని. వైసీపీకి ఓటు వేసినా, టీడీపీకి ఓటు వేసిన న్యాయం జరగదని అన్నారు. మళ్ళీ రాజశేఖర్ రెడ్డి సంక్షేమ పాలన రావాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోడ్ షోలో కాకినాడ పార్లమెంట్ ప్యాన్స్ పార్టీ అభ్యర్థి ఎంఎం పల్లమ రాజు, కాకినాడ రూరల్ నియోజకవర్గం అభ్యర్థిని పెళ్లి సత్యలక్ష్మి, సినిమా సిటీ నియోజకవర్గ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.